REGD. NO. 40 A | విడి ప్రతి 0-2-0 | 4-11-55 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 27 | మేనేజింగు ఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 44

### శాసనసభ్యులచే జిల్లాబోర్డుల పునర్నిర్మాణం ★★★

# ప్రజాస్వామ్య విరుద్ధమని కాంగ్రెస్ హైకమాండ్?

## విజయవాడలో యీ సమస్య వాయిదాకు కారణమిదేనట

### ఆంధ్ర భావ తరంగాలు

1, 2 తేదుల్లో విజయవాడలో జరిగిన శాసనసభ ఐక్య కాంగ్రెస్‌పార్టీ, రాష్ట్ర కాంగ్రెస్ సభ్యుల సంయుక్త సమావేశంలో, జిల్లాబోర్డులను ప్రస్తుతంలాగే మరికొంతకాలం ప్రత్యేకాధికార్ల చేతిలో వుంచుటకే నిర్ణయించబడింది అంటే లోగడ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ, శాసనసభ్యులచే జిల్లాబోర్డులనుపునర్నిర్మించాలని చేసిన తీర్మానము, ప్రత్యక్ష ఎన్నికలద్వారా వీటిని ఏర్పరచాలని రాష్ట్రకాంగ్రెస్ చేసిన తీర్మానమూ- రెండూ త్రోసివేయబడిన వన్నమాట.

శాసనసభ్యులచే జిల్లాబోర్డులను పునర్నిర్మించాలనే నిర్ణయాన్ని కాంగ్రెస్ అగ్రనాయకులు అంగీకరించలేదని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢెబరు, కార్యదర్శి శ్రీ మాధవన్నాయరు ఇది ప్రజాస్వామ్యవిరుద్ధమని అభిప్రాయం వెలిబుచ్చారని, అందువల్ల అది విరమించుకోబడిందని తెలుస్తున్నది. వెంటనే ప్రత్యామ్నాయ నిర్ణయానికి రాలేక, ఆ సమస్య వాయిదా వేయబడినట్లుగూడా తెలుస్తున్నది.



ఆచార్య వినోబాజీగూడా తెలుగువారికంతా ఒకేరాష్ట్రముండాలని వెలిబుచ్చారు. అయితే ఆంధ్రరాష్ట్రీయులు కొంత సహనం వహించాలని సలహాయిచ్చారు

ఫజులాలీ కమిషన్ నివేదికను చర్చించి విశాలాంధ్రను ఆరేళ్ల తర్వాతేగాక, వెంటనే నిర్మాణం గావించమని విజయవాడ సమావేశం తీర్మానించడం ముదావహం. మైసూరు రాష్ట్రంలోని తెలుగు ప్రాంతాలను ఆంధ్ర రాష్ట్రంలో కలపమని, పాండూరుతాలూకాలోని డోర్నకల్లుఫిర్కాను ఆంధ్రలో కలపమనిగూడా కోరుతూ తీర్మానించింది. వుత్తర సరిహద్దులలోని తెలుగువారి విషయం వదలి వేసినందుకు ఫజులాలీ కమిషన్ సూచనలపట్ల అసంతృప్తి వెల్లడిస్తూ ఆయారాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతింపులు జరపాలని వేరొక తీర్మానం గావించబడింది.

తక్షణం విశాలాంధ్ర ఏర్పడవలసిన అవసరానికి రామకృష్ణరావుగారు సూచించిన కారణాలు సముచితంగా, ఎంతో దూరదృష్టితో కూడుకొని వున్నాయి. హైదరాబాద్ నగరం తొమ్మిది జిల్లాలకు రాజధాని నగరంగావుండేదానికంటే, 20 జిల్లాలకు ముఖ్య పట్టణం కావడం లాభదాయకమన్నది ఆయన సూచించిన కారణాల్లో మొదటిది. విశాలాంధ్ర సమస్యను అయిదారేళ్లవరకు సందిగ్ధంగా వుంచితే, అది రాజకీయ అస్థిరత్వానికి దారితీయగలదనేది మరొక ముఖ్యమైన కారణం. తెలంగాణా అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ 55, ప్రతిపక్షాలు 50 మంది వున్నారు. ఇది వాంఛనీయం కాదని, స్థిరత్వాన్ని

—కొరవ 12 వ పేజీలో

సభ్యులలో అత్యధిక సంఖ్యాకులు విశాలాంధ్రకు అనుకూలురు. అట్లనే తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్‌లో, జిల్లాకాంగ్రెస్ సంఘాల్లో అధిక సంఖ్యాకులు విశాలాంధ్రకు వ్యతిరేకులు. విశాలాంధ్రను వ్యతిరేకిస్తూ, ప్రత్యేక తెలంగాణా సూచనను సమర్థిస్తూ రాష్ట్రకాంగ్రెస్ తీర్మానంగూడా చేసింది. అంటే శాసనసభ కాంగ్రెస్‌పార్టీ, రాష్ట్రకాంగ్రెస్ సంఘము యిప్పుడే ఎడముఖం పెడముఖంగా వున్నాయన్నమాట. ఇక ముందు ఎన్నికలలో యీ విభేదాలు మరింత ఎక్కువై, కలుపవీలులేని అఘాతంగామారి, కాంగ్రెస్ విచ్ఛిన్నానికి, కమ్యూనిస్టుల ప్రాబల్యానికి దారితీయగలదు. ఇది ప్రత్యేక తెలంగాణాను కోరే వారికి ఏవిధంగా లాభదాయకమో అర్థం కావడం లేదు. 1951 లో ఆంధ్రలో ఏర్పడిన స్థితి, ప్రత్యేక తెలంగాణా అవతరించడం సంభవిస్తే తెలంగాణాలోగూడా తప్పదు.

—కొరవ 12 వ పేజీలో

★

# తీవ్రమైన విశాలాంధ్ర వివాదం

విశాలాంధ్ర సమస్య తీవ్ర వివాదకర విషయంగా పరిణమించింది.

గతవారంవరకు హైదరాబాద్ తెలుగువారికి సంబంధించి, ప్రత్యేక తెలంగాణా కోరేవారి దృక్పథం మాత్రమే లోకానికి వెల్లడి అయింది. కాని యీ వారంలో విశాలాంధ్రకు అనుకూలంగాగూడా బలమైన వాదం ఏర్పడింది. ఇంతవరకు మౌనంగా వుండిన హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు తక్షణం విశాలాంధ్ర ఏర్పడటమే శ్రేయస్కరమని ప్రకటించారు. దీనితో తెలంగాణాలోని తీవ్ర వాదోపవాదాలు చెలరేగాయి. విశాలాంధ్ర ప్రతికూల ఆందోళనగూడా యీ భాగంలో బలంగా కనపడుతున్నది.

పొందిన ఆంధ్రరాష్ట్రంలో విలీనం కావడం క్షేమకరమని వారి వాదన, 1957 లో, 1961 లో దీనిని ఎన్నికల సమస్యగాచేసి, కాంగ్రెస్ వాదులలోనే సంఘర్షణకు దారితీయడం వాంఛనీయం కాదని రామకృష్ణరావుగారి అభిప్రాయం. వెనుకబడిన తెలంగాణాకు తగిన హామీలు పొందవచ్చుననిగూడా వారి విశ్వాసం.

రామకృష్ణరావుగారి యీ ప్రకటన హైదరాబాదులోని విశాలాంధ్ర వాదులకు మంచి బలాన్ని చేకూర్చింది. ఇంతవరకు వ్యతిరేకంగా వున్నవారిలోగూడా మార్పు తెస్తున్నది.

### వ్యతిరేకత

హైదరాబాద్ శాసన సభలోని తెలుగు

మీ అదృష్టమును ఆహ్వానింపుడు

టిక్కెట్టు 1-కి రూ. 14/- లు
మొదటి బహుమతి రూ. 7,00,000 లు

20-10-55 తేది మావద్ద డర్బీలాటరీ టిక్కెట్టుకొన్న
కనుమూరు మస్తానయ్యదర్గా హెడ్‌ట్రస్టీ
శ్రీ కె. యస్. ఏ. సుబాన్‌సాహెబు
రూ. 4670 లు గెలుపొందారని
తెల్పుటకు సంతసిస్తున్నాము

మార్చినెలలో జరుగు గ్రాండ్‌నేషనల్‌కు టిక్కెట్లు
యీ క్రింది అడ్రసులో పొందవచ్చును.

కోకా గోవిందరావు & సన్స్
ఏజంట్సు : హాస్పిటల్ స్వీప్‌స్టేక్ డబ్లిన్ (ఐర్లాండు)
85, సంతపేట — నెల్లూరు

# నీవు ఉప్పుతెస్తే, నేను పప్పుయిస్తాను

## అభివృద్ధి కార్యాలపట్ల ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ, ప్రజా సహకారాన్ని అభ్యర్థిస్తూ శ్రీ కళా వెంకట్రావు ఉద్ఘాటన

### రెండవ పంచవర్ష ప్రణాళికలో నెల్లూరు పెద్దాసుపత్రి అభివృద్ధికి నాలుగు లక్షలు మంజూరు చేయబడగలదని ప్లానింగుమంత్రి వివరణ

నెల్లూరు రోటరీక్లబ్బు యాజమాన్యమున పెద్దాసుపత్రిలో నిర్మింపబడనున్న రక్తనిధి భవనానికి ఆంధ్రప్రభుత్వ ప్రజారోగ్యశాఖా మాత్యులు శ్రీ కళా వెంకట్రావుగారు గత నెల 29 తేది సాయంత్రం శంకుస్థాపన గావించారు. రోటరీక్లబ్బు అధ్యక్షులు శ్రీ పి. నారాయణరావుగారు సభకు అధ్యక్షత వహించారు.

కుమారి సుబ్బులక్ష్మి ప్రార్థనానంతరం, సభాధ్యక్షులు శ్రీ పి. నారాయణరావుగారు రక్తనిధి స్థాపనకు దారితీసిన పరిస్థితులను వివరించి, భవన నిర్మాణానికి రు. 10 వేలు సహాయమొనర్చి సహాయపడిన చేర్మన్ ఏ.సి. సుబ్బారెడ్డిగారిని, మునిసిపల్ కౌన్సిల్ ను అభినందించారు.

మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు రక్తనిధి భవనానికి శంకుస్థాపనచేస్తూ 'ప్లాస్మా' ప్రమాదకరమైన జబ్బులకు అత్యవసరమైన పదార్థమని, నీటివలెరక్తం సులభంగాలభించే పదార్థంకాదని, రక్తనిధిస్థాపనకు కృషిచేస్తున్న రోటరీక్లబ్బును అభినందించారు. వ్యాధుల చికిత్సకంటే వ్యాధినిరోధ కార్యక్రమానికే ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నదని, ప్రజారోగ్య కార్యక్రమానికి వచ్చేఐదేండ్లలో 8 కోట్ల 25 లక్షలు కేటాయించబడిందని, అదిగాక మంచినీటి సరఫరా పథకాలకు మరొక 2 కోట్ల 23 లక్షలు కేటాయించ



### జాతీయ విస్తరణ, సమాజ వికాస కేంద్రముం సందర్శనం

30 తేది ఉ. 7–30 గం॥ నుండి మ. 2 గంటలవరకు శ్రీ కళా వెంకట్రావుగారు పొదలకూరు జాతీయ విస్తరణకేంద్రమును, వెంకటాచలం సమాజవికాస కేంద్రమును సందర్శించారు.

కొండాయపాళెం హరిజనవాడ రోడ్డుకు మంత్రిగారు ప్రారంభోత్సవం చేశారు; కోళ్ల పెంపక కేంద్రాన్ని సందర్శించారు. పిమ్మట పొదలకూరుమీదుగా తోడేరు గ్రామంపోయి

### ప్లానింగ్ పరిషత్తు

30 తేది మ. 3–30 గంటలకు కలెక్టరు కార్యాలయంలో మంత్రి శ్రీ వెంకట్రావు గారు ప్లానింగ్ పరిషత్తుకు ప్రారంభోత్సవం చేసారు. ప్రారంభంలో కలెక్టరు శ్రీ మెహి బుల్లాగారు పరిషత్తు లక్ష్యాలను వివరించారు. పరిషత్తును ప్రారంభిస్తూ, రెండవ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్ర వాటామ్యయం రు. 125 కోట్లను, స్థానికఋణాలు, కేంద్రం గ్రాంటుల వల్ల సేకరించదలచామని, ఇదిగాక మరొక రు. 20 కోట్లు అదనపు పన్నుల సేకరణ ద్వారా సమకూర్చి రాష్ట్రాభ్యుదయానికి ఖర్చు పెట్టవలసివుందని చెప్పారు. గ్రామాభ్యుదయానికే రు. 18 కోట్లు ఖర్చు చేయబడగలదన్నారు. ప్రజాభ్యుదయానికి ప్రణాళిక ఎట్లా తోడ్పడగలదో చర్చించి తమ అనుభవాలను తెలియజేయవలసిందిగా పరిషత్ సభ్యులనుకోరారు.

### గంగపట్నం గ్రామమందిర శంకుస్థాపన

30 తేది సా. 5 గం.లకు గంగపట్నంలో గ్రామ మందిరానికి మంత్రిగారు శంకుస్థాపన గావించారు. కలెక్టరు శ్రీ మెహి బుల్లా రిపోర్టు చదివారు. శ్రీ వంగల్లు కోదండరామి రెడ్డిగారు సభకధ్యక్షత వహించారు. శ్రీ

'రక్తదాత' శ్రీ నరసింహరావు



18 సార్లు రక్తాన్ని దానంచేసిన త్యాగి శ్రీ యస్. వి. నరసింహరావు బి. ఏ., డి. పి. ఇ., బి. యల్. గారికి, గూడూరు శ్రీ సి. ఆర్. రావుగారిచే బహూకరించిన బంగారు పతకాన్ని, ఆరోగ్యమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు రక్తనిధి భవన శంకుస్థాపనోత్సవ సందర్భమున బహూకరించిన సన్మానించారు.

కోదండరామిరెడ్డి, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారలు జాతీయోద్యమంలో గంగపట్నం గ్రామస్థుల సముచితపాత్రను జ్ఞప్తికితెచ్చి, ప్రభుత్వ సహకారంతో గ్రామకపేక్షలు తీర్చుకోవలసినదిగా కోరారు. మంత్రిగారికి పంచాయితీ వినతిపత్రము, సద్యరత్నములు సమర్పించబడినవి. మాధ్యమిక పాఠశాల, వైద్యాలయం, విద్యుచ్ఛక్తి, రామదుపాళె మునకురోడ్డు కోరబడినవి. మంత్రి సముచిత రీతి సమాధానమిచ్చి, దేశదారిద్ర్య నిర్మూలనంలో ప్రభుత్వకృషికి ప్రజాసహకారాన్ని అభ్యర్థించారు.

### పోస్టల్ పనివారల క్రీడోత్సవాలు

29, 30 తేదుల్లో జరిగిన నెల్లూరు పోస్టల్ డివిజన పనివారల రిక్రియేషన్ క్లబ్ వారి క్రీడోత్సవాలకు, 30 తేది రాత్రి మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారధ్యక్షత వహించారు. పోస్టల్ సూపరింటెండెంటు

—10 వ పేజీలో

## ప్లానింగు మంత్రికీ గూడా రూల్లో పౌరసన్మానం........

బడినవని చెప్పారు. ద్వితీయ ప్రణాళికలో నెల్లూరు పెద్దాసుపత్రి అభివృద్ధికి సుమారు రు. 4 లక్షలు మంజూరు చేయబడగలదని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రజా సహకారాన్ని అభ్యర్థిస్తూ, "నీవు ఉప్పుతెస్తే నేను పప్పుయిస్తాను" అనేది ప్రభుత్వ విధానమని విశదీకరించారు.

18 సార్లు రక్తదానంచేసిన నెల్లూరు వాస్తవ్యులు శ్రీ యస్. వి. నరసింహారావుకు గూడూరు మైకావ్యాపారి శ్రీ సి. ఆర్. రావుగారొసగిన బంగారు పతకమును బహూకరించారు. శ్రీ ఆర్. ఏ. అచ్చారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

◆ ◆ ◆

29 తేది మధ్యాహ్నం రాజాపాళెంలో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి స్వగృహమున విందారగించి, 4 గం॥ కు సిరమిక్ ఫ్యాక్టరీ, క్షయానుపత్రి, పెద్దాసుపత్రులను సందర్శించారు. ఆనాటిరాత్రి రోటరీక్లబ్ వారివిందులో పాల్గొన్నారు.

అక్కడ గ్రామస్థులు రోడ్డు నిర్మాణంగావించుటను సందర్శించి, గ్రామీణ క్రీడలను తిలకించారు. పొదలకూరు ఆరోగ్యకేంద్రమును, బ్లాక్ ఆఫీసును, పశువైద్యశాలను, ఎద్దులు, ఆవుల పెంపకశాలను తనిఖీచేశారు. తర్వాత మొగళ్లూరుపల్లి హరిజన కాలనీని, పాఠశాల భవనమును, మంచినీటి బావిని చూచారు. చిత్తలూరుపల్లి రీడింగ్ రూమును తనిఖీచేసి, ఈశాసచాపలు, నేత ప్రదర్శనమును తిలకించి పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. అక్కడినుండి చెన్నోపల్లిగ్రామంచేరి చాపలు కుండల తయారీ శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. జట్లకొండూరులో కోళ్ల, ఎద్దుల పెంపక కేంద్రాలను చూచారు. పిమ్మట వెంకటాచలంలోవున్న పాఠశాల భవనాన్ని, బ్లాక్ ఆఫీసును, పశువైద్యశాలను తనిఖీ చేశారు.

ఆనాటి మధ్యాహ్నం మంత్రి శ్రీ వెంకట్రావు శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారి విందు స్వీకరించారు.


కామినియా నూనె

[ రిజిష్టర్డు ]

చాలకాలంగా మీకు ప్రియమయినది

వెంట్రుకలు రాలుటను ఆపి బాగుగ పెంచును.
వెంట్రుకల మొదళ్ల మీద పనిజేసి వానిని ఆరోగ్యవంతముగా – నల్లగా ఉంచును.
మెదడుకు చల్లగా నుండి సేదదీర్చును.

* * *

రెండు అణాల పోస్టు స్టాంపులు పంపిన శాంపిలు పంపబడును.



ANGLO INDIAN DRUG & CHEMICAL Co.,
285, Jumma Masjid - P. O. Box 2082, BOMBAY-2.
Sole Agents for Andhra State:- M/s Vijaya Agencies,
P. B. No. 109, VIJAYAWADA-1.

